ప్రేమస్వరూపులారా!

ఆధ్యాత్మిక క్షేత్రమందు విజయము సాధించగోరు ప్రతి వ్యక్తి కూడా శీలత్రయములను అభివృద్ధి గావించుకోవాలి. మొదటిది పవిత్రము. రెండవది సహనము. మూడవది పట్టుదల. వీటినే శీలత్రయములు, పకార త్రయములు. 1st P- purity. 2nd P- patience. 3rd P- perseverence. ఈ శీలత్రయములు ఏ మానవుడు అభివృద్ధి గావించుకొనునో అట్టి మానవుని జీవితము ధన్యమవుతుంది.

గుణము లేని సుతుడు గురిలేని విద్యలు
నీతి లేని జాతి నిష్ఫలంబు.
కాంతి లేని రవి శశి లేని నిశ సుమా
వినుడు భారతీయ వీరసుతుడ!

ముఖ్యముగా మానవ జీవితము గుణత్రయములతో కూడినది. ఇట్టి గుణము కోల్పోయిన మానవత్వమునే కోల్పోయినవాడౌతాడు. నిజముగా మానవతా విలువలు ఈనాటి మానవునకే లేకపోవటం చేత మానవుని కంటె పశుపక్షి మృగాదులు మేలుగా కనిపించుచున్నవి. ఆకార మానవుడుగా రూపొందుచున్నాడు గాని ఆచార మానవుడుగా రూపొందటం లేదు. గుణములే జీవితమునకు బలములు. శీలము లేని జీవితము ప్రాణము లేని జీవితమే. మానవతా విలువలయందు శీలమే ప్రధానమైన బలము.

ఈనాటి విద్యార్థులందుగాని యువకుల యందుగాని శీలము ప్రధాన లక్షణముగా ఉంచుకోవాలి. ఎంత ధనవంతుడైనా, ఎంతటి బలవంతుడైనా, ఎలాంటి అధికారము ఉండినప్పటికీ ఈ గుణము లేకుండిన తన పదవిగాని, ధనముగాని, బలముగాని, విద్యలుగాని అన్నీ వ్యర్థమైపోతాయి. కనుక మానవత్వమును గుర్తింప జేయాలనుకున్నప్పుడు శీలము అత్యవసరము. ఇదే ప్రధానమైన మానవతా గుణము. ఈనాడు నైతికంగా, ధార్మికంగా, ఆధ్యాత్మికంగా విద్యారూపము తీర్చి దిద్దలేకపోవటం చేతనే ఈనాటి చదువులన్నీ ఈ విధమైన దుస్థితికి గురయ్యాయి.

సద్గుణంబులు సద్బుద్ధి సత్యనిరతి
భక్తి శ్రమ శిక్ష కర్తవ్య పాలనంబులు
నేర్పునదే విద్య విద్యార్థి నేర్వవలయు

...నటి గ్రంథ పరిచయమే భావించరాదు. సమాజ సంక్షేమము గుర్తించి దేశము యొక్క భవిష్యత్తు ...సరించి వ్యక్తి యొక్క వ్యక్తిత్వము వ్యక్తము చేయాలి. మానవత్వమనగా ఎంతటి పవిత్రమైనదో, ఎంత...టి దివ్యమైనదో, ఎంతటి భవ్యమైనదో, ఎంతటి నవ్యమైనదో ఒక్క మారి విచారించాలి.

ఎట్టి విద్యలు నియమము నెరుగనట్టి
పక్షి జాతులు పరమమైన నేమము నూని
నేమము నూని జీవింప నేర్చియుండ
తెలివిగల మనుజుడే తెలివి తప్పి
బ్రతుకుచున్నాడు మనుజునికి తెలివి లేదె.

...సుగుణములు నేర్చుకోలేక పోతున్నారు.

జంతూనాం నరజన్మ దుర్లభం. దేనియందు దుర్లభము. ఆహార నిద్ర భయమైథునాదు...లందు పశుపక్ష్యమృగాదులకు మానవులకు ఎట్టి భేదము లేదు. జ్ఞానం నరాణాం అధికం విశేషః జ్ఞానేన శూన్యాః పశుభిస్సమానః. జ్ఞానమే మానవునియందు ప్రధాన నేత్రము. ఈ జ్ఞాన నేత్రమే లేకుండిన పశువులో సమానము. మానవునకు మూడవ నేత్రము విద్య. ఇట్టి పవిత్రమైన విద్యయందు కలిమి ప్రధానమైన ప్రాణముగా భావించాలి. ఎన్ని విధములైన శాస్త్రములు చదివినప్పటికి ముఖ్యమైన మానవ విలువలు గుర్తించటానికి ప్రయత్నించాలి.

చదువులన్నియు చదివి చాల వివేకియై
మదిని తన్నెరుగడు మందమతుడు
ఎంత చదువు చదివి ఎంతెరిగినను
హీనుడవగుణంబు మానలేడు.

తరచి చదువు చదవ తర్కవాదమె గాని
పూర్ణ జ్ఞానం ఇపుడు పొందలేడు
చదువులన్నియు చదివి చావంగనేటికి

24069603.

చావు లేని చదువు చదవవలయు.

దీనికి చావు. కేవలము దేహమునకే చావు. పుట్టిన దానికే గిట్టుటము జరుగుతుంది. పుట్టని గిట్టని ఆత్మ తత్వమునకు ఎట్టి మరణము లేదు. ఎట్టి జననము లేదు. ఇట్టి పునరపి జననం, పునరపి మరణం లేని దివ్యతత్వము మనం పొందాలి.

పునరపి జననం పునరపి మరణం పునరపి జననీ జఠరే శయనం
ఇహ సంసారే బహుదుస్తారే కృపయాపారే పాహి మురారే.
భజగోవిందం భజగోవిందం గోవిందంభజ మూఢమతే.

మనము భగవచ్చింతనలో జీవితము సార్థకము గావించుకోటమే కాకుండా నైతిక, భౌతిక, ఆధ్యాత్మిక తత్వమును అభివృద్ధి పరచుకోవాలి.

ఈనాడు ప్రపంచము లౌకికంగా, వైజ్ఞానికంగా ఎంతయో ప్రగతి సాధించింది. కానీ నైతికంగా మానవత్వము దినదినము నకు దిగజారిపోతున్నది. దీనికి కారణము ఏమిటి? స్వార్థము స్వప్రయోజనము. ఏపని చేసినా స్వార్థము లక్ష్యము నందుంచుకుంటున్నాడు మానవుడు. ఏ తలంపు తలంచినా స్వార్థము లక్ష్యము నందుంచుకుంటున్నాడు. ఏపని చేసినా స్వప్రయోజనమే లక్ష్యము నందుంచుకుంటున్నాడు. ఈనాటి మానవుడు స్వార్థమనే చేతిలో కీలుబొమ్మగా జీవిస్తున్నాడు. ఈ స్వార్థము స్వప్రయోజనములను దూరము చేసుకోవాలి. సామాజిక భావమును, సామాజిక తత్వమును హృదయమందు నింపుకోవాలి. స్వార్థము లేక మానవుడు ఒక్కడుగైనా వేయటంలేదు ముందుకు. ఈ స్వార్థమనే సంకెళ్ళ చేత కట్టబడినాడు ఈనాటి మానవుడు. ఏనాడు స్వార్థమును పరార్థముగా మార్చుకొనునో అనాడే యథార్థమైన విద్యను అభ్యసించిన వారము అవుతాము. హృదయము పరిశుద్ధము గావించుకోవాలి. పవిత్రమైన భావములు పెంచుకోవాలి. మానసిక సంబంధమైన చంచలత్వము అణచుకోవాలి. నిశ్చలము, నిర్మలము, నిస్వార్థమైన హృదయము కలిగినప్పుడు ఏపని చేసినా ఆధ్యాత్మిక మార్గమందు మనం విజయాన్ని పొందవచ్చు.

ఒక శ్రీమంతుడు పుణ్యక్షేత్రములు దర్శించాలని సంకల్పించుకున్నాడు. ప్రయాణసమయమందు అమితమైన లగేజీ వల్ల శ్రమ కలుగుతుందని అన్ని అవసరమైన సామగ్రి ఒక బెడ్డులో చుట్టుకున్నాడు. అన్ని స్టేషనులలో మీరు చూడవచ్చు. Less luggage more comfort make travel a pleasure. ఆ శ్రీమంతుడైనా నిత్యజీవితములో అవసరమయ్యే పదార్థములన్నీ బెడ్డునందే చేర్చుకున్నారు. కాశీ, మధుర, బృందావనము పవిత్రక్షేత్రములన్నీ దర్శించాడు. పగలంతా క్షేత్రములు దర్శించి

సత్కార్యములలో పాల్గొనెడివాడు. అలసిపోయి ఆ బెడ్డునందు పరుండెటప్పటికి నిద్రవచ్చేది కాదు. బాగా అలసిపోయి వచ్చాడు. ఆహారము లేకపోయినా జీవించవచ్చుగాని నిద్ర లేక జీవించటం వీలుకాదు. ఈవిధంగా పగలు దేవాలయములు దర్శించటము పుణ్యకార్యములలో పాల్గొనటము రాత్రి నిద్ర లేకుండా అలసిపోవటము దీనికి కారణం ఏమిటి? దేహరీతిగా సుందర విగ్రహములు దర్శిస్తున్నాడు. పవిత్రమైన నదులలో స్నానము ఆచరిస్తున్నాడు. దర్శనం పాపనాశనం. స్పర్శనం కర్మవిమోచనం, సంభాషణం సంకటనాశనం. ఈ మూడింటి యందు ఉత్తీర్ణుడై పోతూ వచ్చాడు. కాని మానసిక శాంతి కన్పించటం లేదు. కారణం? లోతుకుపోయిన బెడ్డులో ఎక్కువ నల్లులు చేరినాయి. ఈ నల్లుల వలన రాత్రి నిద్రరావటం లేదు. ఈనాడు మన గతి ఇట్లే ఉంటున్నది. దేహరీతిగా మనము అనేక రీతులైన సంతోషములు, సౌఖ్యములు ఆనందములు అనుభవించినట్లుగా కనిపిస్తున్నది. లోపల దుర్గుణములు, దుర్భావములు, దుశ్చేష్టలు అనే నల్లులు చేరినాయి. అవి లోపల ఉండినంతవరకు మనకు శాంతి లభ్యము కాదు. శాంతి బయట ప్రపంచములో లభించేది కాదు. బయట అంతా పీసెస్. నీ ఆత్మశాంతియే నిజమైన శాంతి. శాంతి సంపాయించుకొనేది కాదు. లేక చదివితే లభ్యమయ్యేది కాదు. గురువుల వలన అందుకొనేది కాదు. నీవే శాంతిస్వరూపుడవు. You are the embodiment of peace. You are the embodiment of Truth. You are the embodiment of God. ఇలాంటి నిత్యసత్యమును గుర్తించుకొనుటకు మనం ప్రయత్నించాలి.

శాంతిగాని ఆనందముగాని బయటి వస్తువులందు లేదు. బయటి వస్తువులందే ఆనందము ఉంటుంటే మనము ఎందుకు ఆనందమును అనుభవించకూడదు?! కావలసిన వస్తువులు మన దగ్గరున్నాయి కదా! ఈ వస్తువుల వల్ల మనకు ఎందుకు ఆనందము కలగటం లేదు. కావలసిన వ్యక్తులు స్నేహితులుగా ఉన్నారు కదా. పదార్థముల వల్లగాని వ్యక్తుల వల్లగాని విషయముల వల్లగాని మనకు శాంతిగాని ఆనందముగాని లభ్యము కాదు. ఆనందము నీనుండే ఆవిర్భవించాలి. నీ స్వరూపమే ఆనందస్వరూపము. ఇలాంటి సత్యము మనము చక్కగా గుర్తించాలి. ఆనందము కోసంగాని శాంతి కోసముగాని మనం ఎక్కడ ప్రయత్నము చేయనక్కరలేదు. అన్వేషణ చేసేది కాదు. ఆవిర్భావము చేసుకోవలసినది. వెతకవలసినది కాదు. తెలుసుకోవలసినది. మనము మనయందున్న నిత్యసత్యమైన తత్త్వాన్ని గుర్తించటానికి ప్రయత్నించాలి. ఎవరో మనకు ఆనందము ఇస్తున్నారని భ్రమిస్తున్నాము. భ్రమయే. భ్రమ మనయందున్నంతవరకు బ్రహ్మము

మనకు కనిపించదు. ఈ భ్రమను పారదోలు. బ్రహ్మ నీయందు ఆవిర్భవిస్తుంది. దైవత్వము భిన్నము కాదు.

అట్టి దివ్యతత్త్వము అందరియందు ఉంటున్నది. ఒకరియందున్నది మరొకరియందు లేదు అన్నది లేదు. 'ఈశ్వర సర్వభూతానాం'. ఈ సత్యము విద్యార్థులు చక్కగా గుర్తించాలి. ఈశ్వరుడు ఏరూపములో ఉంటున్నాడు. ప్రేమ రూపములో ఉంటున్నాడు. అందరియందు ప్రేమ ఉంటున్నది. అదే అనేక పర్యాయములు చెబుతూ వచ్చాను 'ప్రేమ ఈశ్వర్ హై ఈశ్వర్ ప్రేమ హై' ప్రేమయే ఈశ్వరుడు ఈశ్వరుడే ప్రేమ. ఈ పవిత్రమైన ప్రేమయే పరమాత్మ స్వరూపము. ఈప్రేమ విషయసంబంధమైనదిగా ఉండకూడదు. లౌకిక సంబంధమైన ప్రేమ ఉండకూడదు. కేవలము ఆత్మ సంబంధమైన ప్రేమగా ఉండాలి. ఆత్మయే ప్రేమ ప్రేమయే ఆత్మ. Love is God. Live in Love. ఈ ప్రేమ తత్త్వము మొట్టమొదట గుర్తించాలి విద్యార్థులు. కానీ దురదృష్టవశాత్తు విద్యార్థులు తమ ప్రేమను పరిపరివిధముల ప్రవహింపచేసుకొని తద్వారా అనేక విధములైన అశాంతులకు గురౌతున్నారు.

ఈ యవ్వనము శాశ్వతము కాదు. మధ్యలో వచ్చి మధ్యలో పోయే కదలిపోయే మేఘములు. ఈ యవ్వనమునకు మురిసిపోయి జీవితము వ్యర్థము గావించుకోకూడదు. ఈ యవ్వనము మహా పవిత్రమైనది. క్షణభంగురమైన సుఖము నిమిత్తమై విలువైన మానవత్వమును మనం వ్యర్థం గావించుకుంటున్నాం. దీనికే శంకరులు చెప్పారు. 'మాకురు ధన జన యవ్వన గర్వం హరతి నిమేషా కాలః సర్వం'. ఈ యవ్వనములో అనేక రకములైన ఉద్రేకములు ఆవిర్భవిస్తాయి. ఈ ఉద్రేకములను అణచుకోటానికి ప్రయత్నించాలి. ఉద్రేక సమయమందు భగవన్నామము స్మరించాలి. ఈ వయస్సు స్థిరన గుణము కాదు. కేవలం కదలిపోయే మేఘములు మాత్రమే. నా జీవితము శాశ్వతమైనది. హృదయమే ఆకాశము. మనస్సే చంద్రుడు. బుద్ధి సూర్యుడు. హృదయమనే ఆకాశములో ఉంటున్నాయి ఇందులో thoughts అనే మేఘములు వస్తుంటాయి. అందులో ఈ యవ్వనమందు చెడ్డ thoughts వస్తాయి. దట్టమైన మేఘములు వస్తాయి. ఈ దట్టమైన మేఘములు వచ్చినప్పుడు సూర్యుడు చంద్రుడు కనిపించరు. ఎంతకాలము కనిపించవు. కదలిపోయే మేఘమంతే. కొంతసేపు ఓపిక పట్టు. తొందరపాటు ఉండకూడదు. Haste makes waste. Waste makes worry so don't be in a hurry. తొందరపాటు ఈ వయస్సులో ఉండకూడదు. శాంతముగా ఉండాలి. శాంతము కంటె సౌఖ్యము మరొకటి లేదు. 'శాంతము లేక సౌఖ్యము లేదు సారస దళ నయనా, దాంతునికైన

24069606

వేదాంతమున్నైన. శాంతము అత్యంత అవసరము. దేహాలతిగా మనోలతిగా శాంతము ఉండాలి. దేహము నుండి వచ్చేవన్నీ ప్రతిబింబములే. కనుక లోపల నుండి వచ్చేవాటిని మొట్టమొదట కంట్రోలు చేయాలి. అదే ఇంద్రియ నిగ్రహము. దీనినే క్రియా యోగము అన్నారు. మన దుర్భావములను, దుష్కర్మలను అరికట్టుటయే యోగము. వీటిని అరికట్టినప్పుడే పవిత్రమైన, నిత్యమైన, సత్యమైన భగవద్భావములు పవిత్రమైన భావములు ఆవిర్భవిస్తాయి.

విద్యార్థులారా! ముఖ్యముగా మీరు ఈ వయస్సులో సాధ్యమైనంతవరకు ఆదర్శ జీవులుగా రూపొందాలి. మీరు సమాజమును మరింత ఉన్నత స్థితికి తెప్పించాలి. ఈనాడు సమాజము చాలా అస్తవ్యస్తముగా ఉంటున్నది. కారణం ఏమిటి? సమాజములో ప్రతివ్యక్తి imitation చేస్తున్నాడు. imitation is weakness. creation is divine. imitation ఏమాత్రము ఉండరాదు. మన విద్యార్థులు ఆదర్శ విద్యార్థులుగా ఉండాలి. ఇంద్రియ నిగ్రహము సాధించాలి. ఆదర్శ గుణములు మనం నిరూపించాలి. సమాజమును శుద్ధి చెయ్యాలి. సమాజములో చేరిన మాలిన్యము చక్కగా తుడిచి వేయాలి. ఇదే మనము ఈనాడు చేయవలసినది. చదువుకొని ఉద్యోగము నిమిత్తమై మీరు త్రుకులాడకండి. ఎందుకనగా ఉద్యోగము ఏమిటి? యోగమే ఉద్యోగము. ఈ యోగము మీరు సాధించాలి. ఏమిటి యోగము సేవయే యోగము. సమాజ సేవలో పాల్గొనాలి. సమాజ సేవ కంటె మించినది మరొకటి లేదు. ఆదర్శమైన సమాజసేవలో అహంకారము నిర్మూలమవుతుంది. అహంకారమే మానవుని అధఃపతనము గావిస్తుంది. సేవలో మనం పాల్గొన్నప్పుడు అహంకారము సహజంగా తప్పిపోతుంది. హృదయపూర్వకంగా మనము సేవ చేయాలి. పవిత్రమైన భావములో మనము సేవ చేయాలి. ఫలితరహితమైన సేవ చేయాలి. ఫలితము ఏమిటి? సమాజములో ఆనందమే ఫలితము. ఇంతకంటె మనకు ఫలితము ఏమి కావాలి. అదే భగవత్స్వరూపము.

నిత్యానందం పరమ సుఖదం కేవలం జ్ఞానమూర్తిం
ద్వంద్వాతీతం గగన సదృశం యోగిహృద్ధ్యానగమ్యం
ఏకం నిత్యం విమలమచలం సర్వధీసాక్షిభూతం
భావాతీతం త్రిగుణరహితం...

ఇదే నిత్యానందం. ఇదే యోగానందం. ఇదే అద్వైతానందం. ఇదే ఆత్మానందం.

ఇట్టి ఆత్మానందము ఎవరితో పుచ్చుకునేది కాదు. అదినీ సహజమైనది. వస్వంత

ఖైనది. నీ ప్రాపంచికాన్ని వదలి ఎవరి ప్రాపంచికం కోసమో ప్రాకులాడుతున్నావు. ఇతరులది మనకు అక్కరలేదు. మనది మనకు చాలును. కావలసినంత మనకు ఉంటున్నది. మనకేమి తక్కువ లేదు. ప్రపంచమంతా మనలోనే ఇమిడి ఉంటున్నది. అలాంటి పరిస్థితిలో నీవు ఇంకొకదాన్ని ఆశించటమెందుకు. ప్రకృతి నీనుండి ఆవిర్భవించినదే. కన్నులు మూస్తే ఏమీ కనిపించదు. కన్నులు తెరుస్తే సర్వము కనిపిస్తున్నది. కాబట్టి కనిపించే దృశ్యమంతా ఎక్కడనుంచి వచ్చింది. నీనుంచే కన్నుల ద్వారా వచ్చింది. కానీ ఈనాటి మానవుడు తన తత్త్వాన్ని తాను గుర్తించుకోలేక పోతున్నాడు. కాన లక్షల మైళ్లనున్న అంతరిక్షమునకు ప్రయాణము చేస్తున్నాడు. అరఇంచి తన అంతరంగంలోకి ప్రయాణము చేయుటం లేదు. బయట ప్రయాణములు చేస్తున్నాడు. ఎన్ని బయట ప్రయాణములు సల్పినా వ్యర్థమే. వ్యర్థమే. నీవు అరఇంచి లోపలకు ప్రయాణము చేయి. అంతా చాలు. అన్నీ నీకు కనిపిస్తాయి.

కలలో ఎన్నో చూస్తున్నాము. ఎన్నో అనుభవిస్తున్నాము. కాని మేలుకుంటే ఏమీ లేవు అది రాత్రి కల. పగలు అందరిని చూస్తున్నాము. అన్నీ చేస్తున్నాము. అన్నింటిని అనుభవిస్తున్నాము. కాని నిద్రపోతే ఒకటి లేదు. ఇది పగటి కల. అది రాత్రి కల. పగటి కలయందు, రాత్రి కలయందు నీవు ఉన్నావు. నీవే ముఖ్యమైన తత్త్వముగా భావించాలి. అనేక పర్యాయములు చెప్పాను. నీవే దైవము నీకంటె దైవము ప్రత్యేకంగా లేదు. నీ అంతర్యామి నీకు అనేక విధములుగా బోధిస్తున్నాడు. సోఽహం. నీవు ఏమాత్రము లక్ష్యం చేయుటం లేదు. పరుల చెప్పిన దానినే పాటిస్తున్నావు. నిన్ను నీవు నమ్మటం లేదు. తనను తాను నమ్మని వాడు ఎవరిని నమ్మగలడు. మొట్టమొదట మిమ్మల్ని మీరు నమ్మండి. నీయందే ఉంటున్నాడు దైవము. దైవము ప్రేమ స్వరూపములో ఉంటున్నది. ఈ ప్రేమను నీవు వ్యర్థము చేయవద్దు. ఈ ప్రేమను పవిత్ర మార్గములో ప్రవేశపెట్టు. అపవిత్రము నీలో ప్రవేశపెట్టవద్దు. పాప మార్గములో ప్రవేశపెట్టవద్దు. తుచ్ఛమైన దేహ వాంఛలలో ప్రవేశపెట్టవద్దు. ప్రేమించు ప్రేమకై. Love for Love. దైవప్రేమ అణుమాత్రము పొందినప్పుడు ఆనందమును అనుభవించవచ్చు. కుచేలుని బాధలు దేని వలన తీరినాయి. కృష్ణుని ప్రేమ వలన తీరినాయి. భగవత్ప్రేమ లభిస్తే చాలు కించిత్. అంతా మనము సాధించవచ్చు. ప్రేమ చేత సాధించలేనిది ఏదీ లేదు. ప్రేమ చేత శత్రువులు కూడా మిత్రులై పోతారు. ప్రేమ చేత దూరము వారు సమీపులై పోతారు. అట్టి పవిత్రమైన, విలువైన, ఘనమైన ప్రేమతత్త్వాన్ని మనం పెంచుకోవాలి.

24069608

ఈనాడు ప్రేమ అదృశ్యం కావటం చేత ప్రపంచమంతా దుఃఖములో మునిగింది. తల్లి బిడ్డలకు ప్రేమ లేదు. అన్నదమ్ములకు ప్రేమ లేదు. భార్యభర్తలకు ప్రేమ లేదు. ప్రేమ ఎక్కడకు పోయింది. ప్రేమను అదృశ్యము చేసుకుంటున్నాము. కృత్రిమమైన ప్రేమతో మనం జీవిస్తున్నాము. అంతా కృత్రిమము. art is out side heart is inside. art heart నుండి వచ్చినదే. ఈ సత్యము విద్యార్థులు గుర్తించాలి. మన హృదయం నుండి అన్నీ రావాలి. దానిలోనే ఉంటున్నది బలమైన ప్రేమ. ఈ ప్రేమ చేత సర్వము సాధించటానికి ప్రయత్నించండి.